క్లుప్తంగా

విద్యార్థుల క్షేత్ర పర్యటన

లింగాలఘణపురం: మండలంలోని సిరిపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శనివారం 'నో బ్యాగ్ డే' సందర్భంగా జీడికల్‌లో సేంద్రియ సాగు చేస్తున్న వెంకటయ్య అనే రైతు పొలంలో క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా రసాయన ఎరువులు, పురుగుల మందులు లేకుండా సాగు చేసే పంటలు, పండ్ల తోటలను చూపించారు. రైతు పండించిన బ్లాక్ రైస్, రెడ్ రైస్ ప్రయోజనాలను తెలుసుకున్నారు. హెచ్‌ఎం రవిశంకర్ మాట్లాడుతూ క్షేత్ర పర్యటనతో విద్యార్థులు ప్రత్యక్ష అనుభవాన్ని, అనుభూతిని పొందుతారని, అందుకే ప్రతి నెల ఆఖరి శనివారం నో బ్యాగ్ డే అంటే పుస్తకాలు లేకుండా బడికి రావడం అనే రోజులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, రైతులు పాల్గొన్నారు.

నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా



జనగామ రూరల్: ఐదేళ్ల ప్రభుత్వం ఏది ఉన్నా పనుల విషయంలో నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎర్రగొల్లపహాడ్‌లో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ మేకల కళింగ రాజు, మార్కెట్ చైర్మన్ సిద్ధిలింగం, మున్సిపల్ చైర్మన్ పోకల జమున, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి పాల్గొన్నారు.

సన్మానం

నర్మెట: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఎంపీపీ తేజావత్ గోవర్దన్ నాయక్ శాలువాలతో సన్మానించారు. శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే గెలుపొందిన తర్వాత కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆయన ఫొటోను బహుకరించారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, లింగాల లక్ష్మి, ఎంపీటీసీలు ఏర్పుల చైతన్యహేబినేజర్, బానోత్ లలితసోమ్లా, ముక్కెర యాదమ్మరామస్వామి, కో ఆప్షన్ సభ్యులు గాదె జోజిరెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



పాలకుర్తి: విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గూడూరు జెడ్పీ హైస్కూల్‌లో చుక్కా రామయ్య ఫౌండేషన్, మహాత్మా గాంధీ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యాన 10 వతరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష పత్రాలను పంపిణీ చేశారు. జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఝాన్సీరెడ్డి మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో మహాత్మాహెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్, చుక్కా రామయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాచర్ల పుల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.

హరినామ సంకీర్తనలో మండల వాసులు



రఘునాథపల్లి: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల–తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖండ హరినామ సంకీర్తనలకు మండల వాసులకు అవకాశం లభించింది. తిరుమలలో ఏర్పాటు చేసిన సంకీర్తనలకు అభయాంజనేయ స్వామి ఆధ్యాత్మిక సంఘం వారు రెండు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శనివారం హింగె మైసరావు, ప్రేమవరం, సుధాకర్, రవీందర్, బీమన్న, ఊర్మిళ, ఇందిర, వరలక్ష్మి, మధురాబాయి, చంద్రమౌళి, యదగిరి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



బచ్చన్నపేట: బండనాగారంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి పలువురు దాతలు విరాళాలు అందించినట్లు ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు శివరాత్రి రాజనర్సు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన నాయకుడు చల్ల మేఘనాథ్ రెడ్డి రూ.1.50 లక్షల విలువైన గ్రానైట్, లక్ష్మాపూర్‌కు చెందిన నూకల మహేందర్‌రెడ్డి, రొంపెల్లి కనుకారెడ్డి ఆలయానికి పార్కింగ్‌టైల్స్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ శివరాత్రి కవిత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి పూజలు

జనగామ: శ్రీరాంనగర్‌కాలనీలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో..



జనగామ: వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



జనగామ: చెన్నకేశవ ఆలయంలో దర్శనం చేసుకుంటున్న భక్తులు



ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది భక్తులతో ఆలయాలు పోటెత్తాయి. స్వామివారు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం, స్వామికి నైవేద్యాలు, పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు చెల్లించారు. లింగాలఘణపురం మండలంలోని జీడికల్ వీరాచల రామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారిని జిల్లా జడ్జి రవీంద్రశర్మ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓలు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చిల్పూరు: ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు



లింగాలఘణపురం: జీడికల్‌లో వీరాచల రామచంద్రస్వామి ఊరేగింపు



జఫర్‌గఢ్: కూనూర్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్: తిరుమలనాథ స్వామి ఆలయంలో..



పాలకుర్తి టౌన్: సోమేశ్వరస్వామి ఆలయంలో..

ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి



పుష్పార్చన చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

జనగామ: స్వామివారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని శనివారం బాణాపురంవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే పల్లా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ఉత్తర ద్వారా దర్శనం చేసు కున్న అనంతరం, నియోజకవర్గ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను సత్కరించి, ఆశీస్సులు అందించారు.

వల్మిడి ఆలయ అభివృద్ధికి కృషి



పూజ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి టౌన్: వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శనివారం మండలంలోని వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డిని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో స్వాగతం పలికారు. నాయకులు సత్యనారాయణ, కుమారస్వామి, రాఘవరావు, నర్సింహరెడ్డి, సర్పంచ్ సైదులు, ఉపసర్పంచ్ చంద్రయ్య ఉన్నారు.

అభినందనీయం

దేవరుప్పుల : పుట్టుకతో చూపు కోల్పోయిన వాకికి దాతలు విరాళం ఇవ్వడం అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ అంథోనిస్వామి(ఎస్‌వీడీ) అన్నారు. శనివారం కడవెండిలో జాన్‌డీబ్రిట్టో హైస్కూల్‌లో విజయవాడకు చెందిన స్నేహబ్లైండ్ స్కూల్ విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రూ. 35,110 విరాళంగా అందజేశారు. జయరాజ్ పాల్గొన్నారు.

ఆటో వాలాల భారీ నిరసన



జనగామ: ర్యాలీలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు

జనగామ: మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆటోలపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని నిరసిస్తూ..ఆ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ తీశారు. అనంతరం ఆర్టీసీ చౌరస్తాలో నిరసన తెలిపారు.

ఆటో కార్మికుల సంక్షేమానికి పాటుపడాలి

దేవరుప్పుల: మహాలక్ష్మి పథకంతో నిరాశ్రయులుగా మారుతున్న ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడాలని ఆటో యూనియన్ మండల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జనగామ–సూర్యాపేట రహదారి చౌరస్తాలో ఆటో కార్మికులు నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలో జరిగే ఆందోళనకు తరలివెళ్లారు. రుద్రోజు వీరాచారి, ఎండీ మజార్ పాషా, ఆవుల వీరన్న, బొడ్డుల రమేష్, పసుల రవి పాల్గొన్నారు.

'మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేయాలి'

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేయాలని ఆటోడ్రైవర్ల సంఘం మండల అధ్యక్షుడు పస్తం ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆటోడ్రైవర్లు శనివారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. నాయకులు దూడల సిద్దులు, జూకంటి గణేష్, కంటెం కనుకయ్య, సందెల లక్ష్మణ్, బొలుగుల లక్ష్మణ్, ఎండి. యాకూబ్, సిరిపాటి ఐలయ్య, ఎద్దు రమేష్, తవిటి భాస్కర్, అయిలయ్య పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో ఆటోడ్రైవర్ల ర్యాలీ

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేయాలని మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ఆటో యజమానులు, కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక రైల్వేస్టేషన్ నుంచి గాంధీ చౌరస్తా మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ తీసి రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మధు, సమ్మయ్య, జయపాల్ ఉన్నారు.

చిల్పూరు: మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ఆటోల్లో ప్రయాణీకులు లేక జీవనోపాధిని కోల్పోవాల్సి వస్తుందని ఆటోడ్రైవర్లు యూనియన్ అధ్యక్షుడు సాదం బీమయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని వ్యతిరేకిస్తూ ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. సాదం విష్ణువర్ధన్, దొంత శ్రీనివాస్, గిరబోయిన రవి, చెరిపెల్లి విజయ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



వేడుకల్లో బాలయేసు విద్యార్థులు

దేవరుప్పుల: లోక శాంతి కోసం జన్మించిన యేసు మార్గం ఆచరణీయమని ఫాదర్ దిలీప్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు అధ్యక్షతన ప్రీ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని ఆయనతోపాటు బ్రదర్ ఇరుదయ రాజుతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం విద్యార్థులు యేసు జననం, మరణంతో కూడిన సందేశాత్మక సాంస్కృతిక కళా నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుమ్మబాల పాఠశాలలో..



బచ్చన్నపేట: మండలంలోని బిషప్ తుమ్మబాల పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో రెవ ఫాదర్ ఆర్.ఇన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా, పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలో నాటికలు వేసి పాటలు పాడి, నృత్యాలు చేసి అందరిని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసిన అనంతరం ప్రిన్సిపాల్ తాటికొండ జోసఫ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో ముందుగా మినీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఇంతకు ముందు విద్యార్థులు క్రీడలు, పాటలు, వ్యాసరచనా, ఉపన్యాసం తదితర పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశామన్నారు. అలాగే పాఠశాలలో చదువుకుంటున్న స్పెషల్ (అనాథ) విద్యార్థులకు మండలంలోని తమ్మడపల్లికి చెందిన కంసాని మధుసూదన్‌రెడ్డి ఆయన తండ్రి యాదగిరిరెడ్డి జ్ఞాపకార్థం చద్దర్లు, స్వెటర్లు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరియపురంలో..



తరిగొప్పుల: మండలంలోని మరియపురంలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు ఆటపాటలతో సందడి చేశారు.

పీవీఆర్ పాఠశాలలో..



లింగాలఘణపురం: వనపర్తి పీవీఆర్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశమని, విద్యార్థులకు లౌకిక విలువలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ అన్ని మతాల ప్రేమ, సహనం, సమానత్వం ప్రదర్శించాలనే ఉద్దేశంతో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ పుట్టిన రోజు కేక్‌కట్ చేసి డాన్సులు, నాటికలు ప్రదర్శించారు.

శ్రీఅరబిందో హైస్కూల్‌లో...



జనగామ రూరల్: పట్టణంలోని శ్రీఅరబిందో హైస్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఇ.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ యేసు క్రీస్తు మార్గం ఆచరించదగినదని అన్నారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.

ఆర్‌సీఎం చర్చిలో..

చిల్పూరు: నిరుపేదలను ఆదుకునే అవకాశం రావడం సంతోషకరమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నియోజకవర్గం ఇన్‌చార్జ్ మారపాక రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్‌సీఎం చర్చిలో పాస్టరల్ సెంటర్ అనిమేటర్స్ టీమ్ ప్రసిడెంట్ బ్రదర్ జీడి జాన్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.

'విజయ డెయిరీ ఎండీగా సీనియర్ ఐఏఎస్‌ను నియమించాలి'

జనగామ: పదవీ విరమణ పొంది విజయ డెయిరీలో విధులు నిర్వర్తిస్తున్న వారిని తొలగించి సీనియర్ ఐఏఎస్‌ను ఎండీగా నియమించాలని విజయ డెయిరీ రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పూసల భవన్‌లో సంఘం రాష్ట్ర కోకన్వీనర్ ఇమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విజయ డెయిరీలో జరుగుతున్న అక్రమాలను వెలికితీసి పక్కదారి పట్టిన పాడిరైతుల సొమ్మును రికవరీ చేయాలన్నారు. బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరారు. రాజయ్య, ధర్మారెడ్డి, రమేష్, నాగేశ్వరావ ఉన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం



క్రిస్మస్ కానుకలు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

జనగామ రూరల్: క్రీస్తు మార్గం అనుసరణీయమని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని గాయత్రి గార్డెన్‌లో శనివారం బిషప్ పాస్టర్ నల్లా జాన్ ఆధ్యక్షతన క్రిస్మస్ పండుగ సందర్భంగా కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఆయన మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతకాలన్నారు. ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా ఉండాలని మత సామరస్యం వెల్లివిరియాలని అన్నారు. ఈ సందర్భంగా పేదలకు క్రిస్మస్ కానుకలను మండలాల వారీగా అందజేశారు. అనంతరం వచ్చిన వారికి భోజనం ఏర్పాటు చేశారు. పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, కంచ రాములు, బనుక శివరాజ్, మహిళ అధ్యక్షురాలు బడికె ఇందిర, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, వంగాల మల్లారెడ్డి, వేణుమాధవ్, మేడ శ్రీనివాస్, గంగం నర్సింహారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, లింగాల నర్సిరెడ్డి, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, సర్పంచ్ సుంకరీ నిర్మల, గుండా శ్రీలత, కాముని జయ, హన్మంతారెడ్డి, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

దేవరుప్పుల: క్రైస్తవ కుటుంబాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని సింగరాజుపల్లి అగాపే బాప్టిస్ట్ చర్చిలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ కానుకలను క్రైస్తవ కుటుంబాలకు పంపిణీ చేశారు. ఆర్ఐ రాజు, పాస్టర్ జాన్ పాల్, యేసు రత్నం,ఖద్రుపాల్‌నాయక్, భర్నాబాస్, లాజర్, రామ్‌చందర్, కొర్నెల్లి పాల్గొన్నారు.

క్రైస్తవులకు ప్రభుత్వ కానుకల పంపిణీ

కొడకండ్ల: తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏడునూతుల కల్వరి చర్చిలో ప్రభుత్వ కానుకలను అందజేశారు. అనంతరం విందు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ పాల్గొన్నారు.

రైతుల శ్రేయోభిలాషి చరణ్ సింగ్



రఘునాథపల్లి: మాజీ ప్రధాని, రైతుల శ్రేయోభిలాషి చౌదరి చరణ్ సింగ్ అని సర్పంచ్ కొయ్యడ మల్లేష్ అన్నారు. మండలంలోని వెల్దిలో శనివారం జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా చరణ్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 70 మంది రైతులను సన్మానించారు. ఉప సర్పంచ్ తిరుమలరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మురళి, సత్తయ్య, లక్ష్మీనారాయణ, భిక్షపతి పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ మండలాన్ని భద్రాది జోన్‌లో చేర్చాలి

జఫర్‌గఢ్: విద్యార్థుల భవిష్యత్ కోసం జఫర్‌గఢ్ మండలాన్ని భద్రాది జోన్‌లో చేర్చాలని స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాదారపు విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జఫర్‌గఢ్ మండలాన్ని యాదాద్రి జోన్‌లో చేర్చడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, విద్య, ఉద్యోగ పరంగా తీరని అన్యాయం జరుగుతున్నదని చెప్పారు. ఇదే విషయాన్ని గతంలో పలుమార్లు ఈ ప్రాంత విద్యార్థి సంఘాలు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం ఈ జోనల్ విధానంపై పరిశీలన చేయాలని కోరారు. అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కేంద్ర పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

బచ్చన్నపేట: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ శివశంకర్ అన్నారు. శనివారం నాగిరెడ్డిపల్లి, పడమటికేశ్వాపూర్‌లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు.

టిప్పర్‌లారీ పట్టివేత

స్టేషన్‌ఘన్‌పూర్: ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మండలంలోని ఇప్పగూడెం గ్రామం నుంచి అక్రమంగా మొరంమట్టిని తరలిస్తున్న టిప్పర్‌లారీని శనివారం పట్టుకుని లారీ ఓనర్, డ్రైవర్‌లపై కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ సట్ల రాజు తెలిపారు. సీఐ తెలిపిన వివరా లు.. ఏపీ–టీఎస్–0391 నంబర్ గల టిప్పర్ లారీలో మొరం అక్రమంగా తరలిస్తున్న సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో లారీ ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాన్ మండలం ముర్మూర్‌కు చెందిన టిప్పర్ డ్రైవర్ బానాల నరేష్, చిల్పూరు మండలం నష్కల్‌కు చెందిన టిప్పర్ ఓనర్ చిర్ర రఘుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

'రాజకీయాలను వ్యాపారం చేస్తున్న పాలకులు'

చిల్పూరు: నేడు డబ్బు, మద్యం అమాయక ఓటర్లకు పంచుతూ గెలుపొందాక వారిని మరిచి రాజకీయాలను వ్యాపారంగా మారుస్తున్నారని దీంతో సామాన్యుడికి చట్ట సభల్లో స్థానం లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం భువనగిరి కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాయన్న, పైస రాములు, వాజ్‌పాయి, యాసిన్, రాజ్‌కుమార్, మధు, వెంకటయ్య, మల్లయ్య ఉన్నారు.

మంత్రికి వినతి

చిల్పూరు: కాజీపేట నుంచి ఐనవోలుకు వెళ్లే ఆర్టీసీ బస్సు నష్కల్ మీదుగా వెళ్లే విధంగా పునరుద్ధరించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఇన్‌చార్జ్ గంటె ఉపేందర్ యాదవ్ అన్నారు. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు.

పంటనష్ట పరిహారం విడుదల చేయాలి

బచ్చన్నపేట: పెండింగ్‌లో ఉన్న వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు పరిహారాన్ని విడుదల చేసి, రైతు రుణమాఫీ చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప కోరారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తరం రాసినట్లు తెలిపారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేటకు చెందిన అద్దెంకి మల్లేశం (40) శనివారం ఇంట్లో ఎవరిలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. మల్లేశం సంతానం లేకపోవడంతో ఓ చిన్నారిని దత్తత తీసుకొని సాదుకుంటున్నారు. భార్యభర్తల మధ్య గొడవలు రావడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

ఇల్లు దగ్ధం

దేవరుప్పుల: ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఇల్లు దగ్ధమైన సంఘటన చింతబాయితండాలో చోటుచేసుకుంది. ధారావత్‌తండా జీపీ పరిధి చింతబాయితండాలో కునసోత్ మధుకర్ ఇంట్లో శనివారం తెల్లవారు జామున గ్యాస్‌లీకేజీతో నిప్పంటుకొని ఇల్లు దగ్ధమైంది. మంటలు లేవడంతో ఇంట్లో ఉన్న వారు అప్రమత్తమైనప్పటికీ ఇల్లుతోపాటు నగదు రూ.లక్ష, పది క్వింటాళ్ల బియ్యం, ఇంట్లోని సామగ్రి కలిసి సుమారు రూ.10 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. సంఘటన స్థలాన్ని ఆర్ఐ రాజు, జీపీ కార్యదర్శి సంధ్యరాణి పరిశీలించారు.

పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

పాలకుర్తి టౌన్: విస్నూరు గ్రామానికి చెందిన వృద్ధుడు జనగామ సోమయ్య(65) శుక్రవారం రాత్రి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై టి.శ్రీకాంత్ తెలిపారు. మృతుడు సోమయ్య కొద్ది రోజు లుగా మద్యానికి బానిసై శుక్రవారం రాత్రి ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. మృతుడి కుమారుడు జనగామ గణేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

కర్ణాటక ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు డికె.శివకుమార్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర శనివారం బెంగుళూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు.